ఐటీ మంత్రి నారా లోకేష్‌తో

ఆత్మీయ విందులోపాల్గొన్న వేమిరెడ్డి కుటుంబ సభ్యులు

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త – **వైద్యం** ఉండవల్లిలో గల ముఖ్య మంత్రి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా ప్రజా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలతో పాటు, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్‌రెడ్డి పాల్గొన్నారు. ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ విందు కార్యక్రమంలో మంత్రి లోకేష్ వేమిరెడ్డి కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కుటుంబ సభ్యులు కూడా హాజరై లోకేష్‌తో కలిసి భోజనం చేశారు. ఈ విందు కేవలం మర్యాదపూర్వక భేటీగానే కాకుండా జిల్లా అభివృద్ధిపై చర్చకు వేదికగా నిలిచింది. భోజనం చేస్తూనే నియోజకవర్గాల్లోని ప్రధాన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పురోగతి గురించి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి మంత్రి లోకేష్ వివరాలు సేకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించారు. పార్టీ బలోపేతం, రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజా ప్రతినిధులకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు.

మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని పరిశీలించిన ఎంపీ వీపీఆర్

నెల్లూరు, మార్చి 4, ప్రభాత వార్త నవాబుపేటలో ఉన్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని నవాబ్‌పేటలో ఉన్న ఆర్యవైశ్య మహాలక్ష్మీ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం పున:నిర్మాణంపై కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఆలయాన్ని భక్తుల సహకారంతో పున:నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. 2024 ఏప్రిల్‌లో ఆలయ పున: నిర్మాణ పనులు మొదలు పెట్టారని, కొనసాగుతున్నాయన్నారు. ఇంత మంచి ఆలయాన్ని నిర్మిస్తున్న నేపథ్యంలో టీటీడీ దృష్టిలో పెడితే తప్పకుండా తగిన సహాయం అందుతుందని సూచించారు. శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిఆశీస్సులతో పనులు త్వరగా పూర్తయి భక్తులకు ఆలయం అందుబాటులోకి రావాలని, అమ్మవారి దీవెనలు ప్రజలపై ఉండాలన్నారు. అంతకుముందు ఉస్మాన్ సాహెబ్ పేటలో ఉన్న సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ఆలయ కమిటీ అధ్యక్షులు సుదర్శన్, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, సాయిరాం సుధాకర్, ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు మండలంలోని సింగనపల్లిలో

మేకపాటి చేతలు మీదుగా వాటర్ ప్లాంట్ ప్రారంభం

మర్రిపాడు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామంలో దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకార్థంగా సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మాజీ ఎంపి మేకపాటి విక్రమ్‌రెడ్డిలు బుధవారం ప్రారంభజంచారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతు మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలం అభివృద్ధి తమ కుటుంబం వల్లే సాధ్యమైందని అన్నారు. దివంగత ముఖ్యమ్రంతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో త్రాగునీరు,సాగునీటి అవసరాల కోసం సోమశిల హైలేవల్ కెనాల్‌ను తమ తండ్రి మేకపాటి రాజమోహన్‌రెడ్డి తీసుకొని వచ్చారని అన్నారు. ప్రస్తుతం మర్రిపాడులో హైలెవల్ కెనాల్ విషయంలో భూకేటాయింలు తారుమారు కావడానికి ఈ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతు అధికారంలో ఉన్న లేకపోయినా ఆత్మకూరు,ఉదయగిరి, నియోజకవర్గాలను సొంత నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం గడిచిన 22 నెలల్లో హైలెవల్ కెనాల్ పనులు శూన్యమని విమర్శించారు. నియోజకర్గం అంతా ఇసుక మైనింగ్ అక్రమాలు పెరిగి పోయాయని మర్రిపాడు డంపింగ్‌లో ఉన్న ఇసుక కొండను మంత్రి కాకముందే మాయం చేశారని ఎద్దెవ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. 17 మెడికల్ కాలేజిలు పది షిషింగ్ హార్బర్లు తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనని అన్నారు. ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలలో తమ కుటుంబంపై వేలెత్తి చూపే నాయకులు ఎవ్వరు లేరని మేకపాటి కుటుంబం నేతలు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

కనుల పండువ గా...

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణం

బిట్రగుంట మార్చి 4 ప్రభాతవార్త బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవా ల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.వైఖానస సాంప్రదాయ ప్రకారం పాల్గొణ మాస పౌర్ణమి రోజున ఈ కళ్యాణ మహోత్సవం అత్యంత కమనీయంగా వేదమంత్రాలు మధ్య నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా భక్తులు గోవింద నామస్మరణతో బిల కూట క్షేతం మార్మోగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముత్యాల తలంబ్రాలు కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి ద్వారా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ రామ్ మాల్యాద్రి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు శ్రీస్వామి వారికి, అమ్మవార్లకు సమర్పించారు. జిల్లా నలుమూల నుండి విశేషంగా ఈ మహోత్సవాన్ని తలకించేందుకు హాజరయ్యారు. నూతనంగా అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన లక్ష్మి కృష్ణ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం శోభయమానంగా జరిగింది. ఉభయకర్తలు తోపాటు అర్చకులు, వలువురు ప్రముఖులు వేదిక పైన ఆశీనులయినారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

కండలేరులో 52.710 టీయంసీల నీటిమట్టం

రాపూరు, మార్చి 4, ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో బుధవారం ఉదయానికి 52.710 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 240 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2240 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2580 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

కోవూరు నియోజకవర్గం పారిశ్రామిక స్వర్గదామం

ఇఫ్కో కిసాన్ సెజ్ పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు మండలంలో ఉన్న ఇఫ్‌కో కిసాన్ సెజ్ పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంగా బుధవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ 2026-27 బడ్జెట్‌లో 3161 కోట్లు, యువత నైపుణ్యాభివృద్ధికి 1332 కోట్లు కేటాయించడం శుభపరిణామం అన్నారు. గత ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోయే స్థితి నుంచి నేడు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వలన అంతర్జాతీయ సంస్థలు ఏపీవైపు చూస్తున్నాయన్నారు. ప్రధానంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్‌కో కిసాన్ సెజ్‌లో దాదాపు 10705 కోట్లు భారీ పెట్టుబడులతో 6 దిగ్గజ సంస్థలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. మార్చి 1న శంకుస్థాపన చేసుకున్న గాయత్రి రెన్యూవల్ ఎనర్జీ 260 కోట్లతోనూ, టాటా సోలార్ ప్లాంట్ 6675 కోట్లతోనూ, ప్రైమ్ ఆసియా ఫుట్‌వేర్ 600 కోట్ల తోనూ, ఐఎఫ్ఎఫ్ మెడికల్ కెమికల్స్ 300 కోట్లతోనూ, శ్యామ్ మెటాలిక్ సంస్థ 2500 కోట్లతోనూ, రామ్‌సే బయో ఇథనాల్ సంస్థ 170 కోట్ల రూపాయలతో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలను నెలకొల్పబోతున్నాయన్నారు. ఈ అద్భుత ప్రగతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ల సమర్థతకు నిదర్శనమన్నారు. 30 సంవత్సరాలుగా కిసాన్ సెజ్ భూములు ఇచ్చిన రైతులు ఎదురు చూశారని, వారి కలలు నేడు నెరవేరుతున్నాయన్నారు. ఈ ఇఫ్‌కో కిసాన్ సెజ్‌లో ప్రారంభించనున్న పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా చట్ట బద్దమైన హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొడవలూరు మండలం బొడ్డువానిపాలెంలో భూములు తీసుకుని పరిశ్రమలు నెలకొల్పకుండా ఖాళీగా ఉంచిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాను ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చడంలో ముఖ్యమంత్రి దిశ్రా నిర్దేశంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి ఫలితంగా రామాయపట్నంలో లక్ష కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ రిఫైనరీ వస్తుందని ఈ సందర్భంగా ఆశా భావం వ్యక్తం చేశారు.

నెల్లూరు రైల్వే స్టేషన్‌లో 12.5 కిలోల గంజాయి స్వాధీనం

- పాత నేరస్తుడు అరెస్ట్

నెల్లూరు క్రైం, మార్చి 4, ప్రభాతవార్త : నెల్లూరు రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. నెల్లూరు రైల్వే డిఎస్పీ మురళీధర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గుంటూరు రైల్వే జిల్లా పరిధిలోని నెల్లూరు రైల్వే స్టేషన్‌లో భద్రతా తనిఖీల సందర్భంగా 12.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. రైల్వే డీజీపి ఆదేశాల మేరకు, నెల్లూరు రైల్వే డిఎస్పీ జి. మురళీధర్ పర్యవేక్షణలో, నెల్లూరు రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. సుధాకర్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్ గౌడల నేతృత్వంలో ప్రత్యేక బృందం తనిఖీలు చేపట్టింది. మంగళవారం రాత్రి సమయంలో ప్లాట్‌ఫాం నంబర్ 2, 3ల వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని బ్యాగులను పరిశీలించగా.. 13 ప్యాకెట్లలో మొత్తం 12.5 కిలోల గంజాయి లభించింది. అలాగే రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు రాష్ట్రం హోసూర్‌కి చెందిన విశ్వనాథ్ (38) గతంలో కూడా ఇలాంటి నేరాల్లో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతనిపై పలు గంజాయి అక్రమ రవాణా కేసులతో పాటు హత్య కేసులోనూ నిందితుడుగా ఉన్నాడు. ఒడిశా రాష్ట్రం రాయగడ ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, బెంగళూరు, హోసూరు ప్రాంతాలకు తరలించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించిన జీఆర్‌పీఎస్ ఎస్సైలు కె. వెంకటేశ్వర్లు, ఎన్. హరిచందన ఏఎస్ఐ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుళ్లు వి. కిరణ్, ఎ.మణికంఠలను ఉన్నతాధికారులు అభినందించారు.

కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వృద్ధురాలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 4, ప్రభాతవార్త తన కుమారుడి నుంచి తన ఇంటిని తనకు ఇప్పించి సమస్య పరిష్కరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను స్వయంగా కలిసి వృద్ధురాలు రమాజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. కావలికి చెందిన రమాజ్యోతి అనే వృద్ధురాలు గత సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చి జాయింట్ కలెక్టర్, డిఆర్ఓను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్ సీఎం సమీక్ష సమావేశానికి విజయవాడకు వెళ్లి వున్నందున బుధవారం కలెక్టర్‌ను వారి చాంబర్లో స్వయంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. చిరకాలంగా ఎదురుచూస్తున్న సమస్య ఒక్క అర్జీతో పరిష్కారమవడంతో వృద్ధురాలి ఆనందానికి అవధులు లేకపోయాయి. కలెక్టర్‌తో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని, ప్రభుత్వం పరంగా అన్ని విధాల అండగా ఉంటామని ఆమెకు భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట డిఆర్వో విజయ్ కుమార్ వున్నారు.

హౌసింగ్ శాఖపై చర్చలో అసెంబ్లీలో

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం : పేదలకు ఇళ్ల నిర్మాణ పథకాన్ని వైసీపీ ప్రభుత్వంలో గందరగోళంగా మార్చారు. ఏ కాలనీలో ఏ ఇల్లు పనికొస్తుందో.. ఏ బేస్‌మెంట్ పనికిరాదో తెలియని పరిస్థితి నెలకొంది. వాటిలో ఏ నిర్మాణం పనికొస్తుంది. ఏ బేస్‌మెంట్ పనికిరాదో తేల్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కాలనీలకు భూసేకరణ విషయంలోనూ అక్రమాలకు పాల్పడ్డారు. అసైన్మెంట్ భూములను సేకరించి ప్రభుత్వం దగ్గర ఎకరాకు రూ.20లక్షలు, రూ.30లక్షలు తీసుకున్నారు. అసలు లబ్దిదారులకు మాత్రం రూ.5లక్షలు, రూ.10లక్షలు ఇచ్చి మోసం చేశారు.

భూసేకరణపైనా సమగ్ర విచారణ జరగాల్సి ఉంది

గతంలో నియోజకవర్గానికి ఏడాదికి ఎన్ని ఇళ్లు కేటాయిస్తారనేదానిపై ఒక కోటా ఉండేది. దాని ప్రకారం మండలానికి 100, 200, 300 ఇళ్ల చొప్పున సర్దుబాటు చేసే వాళ్లం. పేదల కాలనీల్లో రోడ్ల నిర్మాణంపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

హౌసింగ్ మంత్రి పార్థసారథి స్పందన

నెల్లూరు జిల్లాలో ఏ ఇళ్లు రిపేర్లకు పనికొస్తాయో గుర్తించాం. అలా చేయలేని వాటిని పూర్తిగా తొలగించి పాత కాంట్రాక్టర్లతో పునర్నిర్మాణం చేసేలా ఆదేశాలిచ్చాం. ముందుకు రాని కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. అసైన్మెంట్ భూముల సేకరణ రెవెన్యూ శాఖ పరిధిలో ఉంది. ఎమ్మెల్యేలకు ఇళ్ల కోటా కేటాయించే విషయంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తాం. కాలనీల్లో రోడ్ల నిర్మాణం వేగవంతం చేయడానికి నిధులు కేటాయించాలని పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల మంత్రులను కోరుతున్నాం.

ఎస్‌టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఎ పిడి

రాపూరు,మార్చి 4ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిణి కె.సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థినీలతో సమావేశమై వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. వారితో ముఖాముఖిగా మాట్లాడి రాబోయే వార్షిక పరిక్షల కోసం వారు ఎలా సిద్దమైతున్నారన్న విషయాలను తెలుసుకున్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా పరిక్షలను వ్రాయాలని ఆమె విద్యార్థినీలకు సూచించారు. తదుపరి పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను, రికార్డులను, మద్యాహ్న భోజనాన్ని చూసి, విద్యార్థినీలకు మెనూ ప్రకారం నాణ్యమైన బోజనం అందుతుందా లేదా అన్న విషయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో స్వచ్ఛాంధ్రా మిషన్ కింద నిర్మితమైతున్న మరుగుదోడ్ల పనులను ఆమె పరిశీలించారు. ఇంకా పాఠశాలకు ఎమైనా అదనపు వసతులు కావాల్సి వుంటే తనకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ కె. క్రిష్టియానా జ్యోతి,ఇతర ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

నెల్లూరు జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం

- ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన అమలుకు చర్యలు
- నెల్లూరు జిల్లాలో ఆరు గ్రామాలు మోడల్ సోలార్ విలేజ్ పోటీలో సౌర శక్తి ప్రోత్సాహానికి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం
- మోడల్ సోలార్ గ్రామాల అభివృద్ధికి అధికారుల సమన్వయం
- గ్రామాల్లో సోలార్ విద్యుత్ వినియోగానికి చర్యలు

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం అమలుపై సమీక్ష సమావేశం బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశాన్ని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా గ్రామాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ స్వచ్ఛమైన, పచ్చ శక్తి వినియోగాన్ని పెంచడమే లక్ష్యమని తెలిపారు. ఈ పథకాన్ని 29 ఫిబ్రవరి 2024న ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా 2027 మార్చి నాటికి 1 కోటి గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేయడం లక్ష్యమన్నారు. సోలార్ యూనిట్ ఖర్చు సుమారు ప్రతి కిలోవాట్‌కు రూ.65,000గా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా 1 కిలోవాట్‌కు రూ.30,000, 2 కిలోవాట్‌కు రూ.60,000, 3 కిలోవాట్‌కు రూ.78,000 వరకు అందిస్తుంది. ప్రతి జిల్లాలో ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేయడం ఈ పథకం లక్ష్యమన్నారు. గ్రామాల్లో పచ్చ, స్వచ్ఛమైన విద్యుత్ వినియోగాన్ని పెంపొందించడం ద్వారా శక్తి స్వావలంబన సాధించడమే ప్రధాన ఉద్దేశ్యం. తాజా జనగణన ప్రకారం 5,000 మందికి పైగా జనాభా ఉన్న గ్రామాలు మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు పరిగణించబడతాయి. గ్రామాల్లో గృహాల కోసం సోలార్ హోమ్ లైటింగ్ వ్యవస్థలు సోలార్ ఆధారిత నీటి సరఫరా వ్యవస్థలు వ్యవసాయ అవసరాల కోసం సోలార్ పంపులు, గ్రామ రహదారులపై సోలార్ వీధి దీపాలు వంటి సాంకేతిక పరిజ్ఞానాలను ప్రోత్సహించనున్నారు. ఈ పథకాన్ని రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ అమలు చేస్తుంది. నెల్లూరు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలు జిల్లా స్థాయి కమిటీ, నెల్లూరు జిల్లాలో క్రింది 6 గ్రామాలను అభ్యర్థి గ్రామాలుగా గుర్తించింది. లేగుంటపాడు బిట్రగుం టమహిమలూరు కలివెలపాలెం కాకుపల్లి మనుబోలు ఈ గ్రామాలు పరస్పరం పోటీ పడుతూ మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేయబడతాయి. పోటీ కాలం 01.03.2026 నుండి 31.08.2026 వరకు ఆరు నెలలుగా నిర్ణయించబడిందన్నారు. పోటీలో విజయం సాధించిన గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఎంపికైన గ్రామాన్ని పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర పునరుత్పాదక ఇంధన సంస్థ ద్వారా వివరమైన ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయబడుతుంది. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ బాలచంద్ర, ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను నాయక్, కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీ, కోవూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చౌదరి, నెల్లూరు రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మునీంద్ర, ప్రభాకర్, రవి కుమార్, అశోక్, చిన్న స్వామి నాయక్, సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతయ్య, అనిల్, కుమార్, ప్రదీప్, గంగా సుబ్బయ్య అలాగే జిల్లాలోని సోలార్ వెండర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

మాలేపాటి రవీంద్రనాయుడు, మాలేపాటి లోకేష్‌లకు హత్యాయత్నం కేసులో తెలంగాణ పోలీసు నోటీసులు

దగదర్తి, మార్చి 4, ప్రభాతవార్త : మాజీ సీనియర్ జర్నలిస్టు, ప్రస్తుత దగదర్తి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాంత్ నాయుడుపై గత ఏడాది డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ నగరంలో జరిగిన సుపారీ హత్యాయత్నం కేసుకు సంబంధించి సైబరాబాద్ పోలీసులు బుధవారం నాడు ఈ కేసులో హత్యాయత్నం ఆరోపణలు ఎదుర్కొంటున్న మాలేపాటి రవీంద్రబాబు అలియాస్ రవీంద్రనాయుడు, మాలేపాటి లోకేష్, కంచర్ల సునీల్ కుమార్, కంచర్ల రమేష్‌లకు విచారణకు హాజరు కావాలని, పోలీసు విచారణకు పూర్తిగా సహకరించాలని లేనిచో పర్యావసనాలకు సిద్దంగా ఉండాలని నోటీసులు జారీ చేశారు. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక పోలీసు బృందం బుధవారం దగదర్తి గ్రామానికి రావడం జరిగింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పైన తెలిపిన వ్యక్తుల ఇళ్ళకు వెళ్లి నోటీసులు అందజేశారు. వీరిలో కొందరు కుటుంబ సభ్యులు నోటీసులు తీసుకునేందుకు నిరాకరించడంతో వారి ఇంటి గోడకు అంటించడం జరిగింది. 11న బుధవారం కేసు విచారిస్తున్న పోలీసులు ముందు ఉదయం 10గంటలకు తప్పక హాజరు కావాలని నోటీసులో తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో సుపారీ గ్యాంగ్లో కీలకంగా వ్యవహరించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి పైన తెలిపిన వ్యక్తులకు విచారణకు రావాలంటూ నోటీసు జారీ చేయడం గమనారం.

విద్యార్ధులకు భరోసా కల్పించిన అమ్మచారిటబుల్ ట్రస్టు

– 10వ తరగతి విద్యార్ధులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

ఇందుకూరుపేట, మార్చి 4, ప్రభాతవార్త : విద్యార్ధులు చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని మండల విద్యాశాఖ అధికారి సునీల్ అన్నారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 10వ తరగతి

విద్యార్ధులకు ఉచితంగా పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు వ్యవస్థాపకులు దొడ్ల మల్లిఖార్జున అధ్యక్షత వహించగా, ఎంఈఓ సునీల్, స్థానిక ఎస్సై నాగార్జునరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్ధులు పరీక్షలంటే భయం వీడి, ఆత్మ విశ్వాసంతో రాయాలని సూచించారు. విద్యార్ధుల విద్యాభివృద్ధికి అమ్మ చారిటబుల్ ట్రస్టు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పరీక్షా సమయంలో విద్యార్ధులకు అవసరమైన సామాగ్రిని అందించి, వారిలో నైతిక స్థైర్యాన్ని నింపేందుకు ట్రస్టు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో స్పూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు దొడ్ల మల్లిఖార్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్ధులు చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశంతో ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. 10వ తరగతి విద్యార్ధులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రస్టు తరుపున విద్యార్ధులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, హరిత, హౌసింగ్ ఏఈ డీవీ సుబ్రహ్మణ్యం, ప్రముఖులు గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ట్రస్టు సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇందుకూరుపేట, మార్చి 4, ప్రభాతవార్త : ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్(కేఎంఎస్) 2025 –2026లో భాగంగా ఇందుకూరుపేట కో-ఆపరేటీవ్ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం సొసైటీ

ప్రాంగణంలో ఘనంగా జరిగింది. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన విధివిధానాల గురించి వివరించారు. ధాన్యం నాణ్యత, తేమ శాతం తదితర అంశాల గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందేందుకు రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను అధికారుల బృందం వివరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ గండవరపు అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. సొసైటీ సీఈఓ ఆత్మకూరు మహేష్ కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించామని, రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని సూచించారు.

టపాసుల తయారీ కేంద్రాలపై ఆర్డీవో అనూష అధికారులతో కలిసి మెరుపు దాడులు

– భద్రతా ప్రమాణాలు పాటించని తయారీదారులపై చర్యలు తీసుకుంటాం

– నిబంధనలు పాటించని పది టపాసుల కేంద్రాల మూత

నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 4, ప్రభాతవార్త : ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న టపాసుల తయారీ కేంద్రాలపై చర్యలు తీసుకుంటామని నెల్లూరు ఆర్డీవో ఎన్ఎస్ అనూష హెచ్చరించారు. నెల్లూరు శివారు ప్రాంతం పొర్లుకట్ట వద్ద టపాసుల తయారీ కేంద్రాలను బుధవారం అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, కార్మిక శాఖల అధికారులతో కలిసి ఆమె

దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాకినాడలో జరిగిన క్రాకర్ యూనిట్ పేలుడు ఘటన బాధాకరమని, అలాంటి ఘటనలను దృష్టిలో పెట్టుకుని నెల్లూరు జిల్లాలో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి అన్ని టపాసుల తయారీ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మార్చి 31తో ఈ ప్రాంతంలో ఉన్న తయారీదారుల మ్యానుఫ్యాక్చరింగ్ అనుమతి గడువు ముగుస్తున్న దృష్ట్యా ప్రస్తుతం జిల్లా అగ్నిమాపక అధికారి ఆధ్వర్యంలో టపాసుల తయారీదారులకు మెమోలు జారీ చేశామని, ప్రస్తుతం ఎలాంటి తయారీ లేకుండా ఇక్కడున్న పది టపాసులు తయారీ కేంద్రాలను మూసి వేయడం జరిగిందన్నారు. ఇదే ప్రాంతంలో 2018లో పేలుడు ఘటన జరిగిందని, అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఒక సీక్రెట్ కమిటీని నియమించి తనిఖీలను ముమ్మరం చేస్తామని వెల్లడించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా తయారీదారులు ఇసుక, వాటర్, ఇతర అన్ని భద్రతా ప్రమాణాలు కలిగి ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై నిరంతరం దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రాణ ఆస్తి నష్టం జిల్లాలో సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు నెల్లూరు తహసీల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి

ఉదయగిరి, మార్చి 4, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థినీ, విద్యార్థులతో బుధవారం ఉమెన్స్‌డే రోజు ఎస్సై ఇంద్రసేనారెడ్డి స్పెషల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా నెల్లూరు జిల్లా ఉదయగిరి స్థానిక హైస్కూల్లో విద్యార్థినీలకు ఎస్సై ఇంద్రసేనారెడ్డి

ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఎవరైనా సరే సందర్భం వచ్చినప్పుడు తనను తాను ఎలా రక్షించుకోవాలి అనే దానిపై ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మన చుట్టూ జరుగుతున్న కొన్ని పరిణామాలు చూస్తుంటే మహిళలు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని అప్పుడే సమాజంలో ముందుకు వెళ్లగలరని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినీలు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా నేర్చుకోవాలని ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని వివరించారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ

వింజమూరు, మార్చి 4, ప్రభాతవార్త : వింజమూరులో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని బుధవారం రాత్రి ఉదయగిరి ఎస్సీ వెల్ఫేర్ సంక్షమ సహాయ అధికారి రమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్ధులతో మాట్లా డుతూ వచ్చే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ప్రతిభ కనపరచాలని సూచించారు. విద్యార్ధులకు సక్రమంగా మెనూ అమలు చేయలని, సెలవు

దినంకు విద్యార్ధులు వసతి గృహాన్ని వదిలి ఇంటికి వెళ్లకుండా ఇక్కడే ఉంచి బాగా చదివించాలని వార్డెన్‌కు సూచించారు. మరుగుదొడ్లు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్‌కి తెలిపారు.

అందరిని ఆకట్టుకున్న మల్లన్న ఊంజిల్‌సేవ పుష్పయాగం

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : కావలి పాత ఊరు శివాలయంలో శ్రీదుర్గా భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనలతో ఆలయ ఈ ఓ అరవ రాధాక్రిష్ణ సహకారంతో వ్యవస్థాపక దర్మకర్త కసవరాజు వెంకట మల్లికార్జున క్రిష్ణమోహన్ సలహాలతో ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్ పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్దలతో బుధవారం ఊంజిల్‌సేవ, వివిధ ప్రదేశాల నుంచి రకరకాల పరిమళ పుష్పాలతో స్వామివార్లకు కన్నుల పండుగగా పుష్పయాగాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలను ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో భక్తిశ్రద్దలతో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని తీర్ధప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

విద్యుత్ సంస్థ కు పిల్లర్ లైన్ మ్యాన్ : ఈ.ఈ.ఎం.శ్రీధర్

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త–వైద్యం : ప్రతి ఇంట వెలుగులు నింపేవాడు లైన్ మ్యాన్ లైన్ మ్యాన్ లు ఫీల్డ్ లో పనిచేస్తున్నపుడు తగు జాగ్రత్తలు పాటించాలి మీ కుటుంబం నీ కోసం ఎదురుచూస్తూ ఉం టుంది.కావున ఫీల్డ్ లో సేఫ్టీ కిట్స్ తో అన్ని ఉన్నత ప్రమాణాలతో సిబ్బంది పనిచేయాలి ఈ .ఈ. ఎం. శ్రీధర్ ఏకె. నగర్ సబ్ డివిజన్ డిఎస్ఆర్ సబ్ స్టేషన్ లో లైన్ మ్యాన్ దినోత్స వ వేడుకలను అట్టహాసంగా నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం. శ్రీధర్ లైన్ మ్యాన్ దినోత్స వ సందర్భంగా సబ్ డివిజన్ సిబ్బంది తో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి గా పాల్గొన్న నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ శ్రీధర్ గారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థ కు ఓ ఎమ్(ఆపరేషన్ మెయింటనెన్సు) సిబ్బంది పిల్లర్ లాంటి వాళ్లు కొనియాడారు. ప్రతి సంవత్స రం జాతీయ భద్రతా వారోత్స వాలలో భాగంగా మార్చి 4 వ తేదీని లైన్ మ్యాన్ దినోత్స వం గా పరిగణించబడుతుంది అని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగం చాల జాగ్రత్తగా చేయాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఒక బ్రేక్ డౌన్ వచ్చింది అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. నేను ఎప్పుడు ఒకటి నమ్ముతానని ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తే వారి కుటుంబ వ్యవస్థ కూడ చక్కగా ఉంటుంది అని ఎప్పుడైతే మనం విదినిర్వహణ లో అంకితభావంతో పనిచేయమో అప్పుడు మన కుటుంబ వ్యవస్థ కూడ బాగుండదు అని తెలిపారు. అందరి కుటుంబాలలో వెలుగులు నిలిపేది మీరే అని తెలిపారు.విద్యుత్ సిబ్బంది ఫ్రంట్ లైన్ వారియర్స్ అని తెలిపారు.లైన్ మ్యాన్ దివాస్ ను ఇంత చక్కగా ఏర్పాటు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది ఫీల్డ్ లో పనిచేయుచున్నప్పుడు చాల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరంత ఒత్తిడి చేసిన తగు జాగ్రత్తలు తీసుకుని ఫీల్డ్ లో పని చేయాలని తెలిపారు . వినియోగదారులతో మంచి సంబంధాలు కలిగివుండలని తెలిపారు. కంపెనీ ఆర్థిక పరిస్థితి మీ చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. తరువాత ఎస్.ఈ. చేత కేక్ కట్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్స్ విజయ్, రామ్ ప్రసాద్, జూనియర్ ఇంజనీర్ సుకుమార్ అశోక్ సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాతికేళ్ల తర్వాత విపత్తు నిర్వహణ చట్టసవరణ

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త–వైద్యం : అనుమతుల మంజూరు వేగవంతం చేయడంతో పాటు నిబంధనలు కఠినంగా అమలు చేయాలి అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును స్వాగతిస్తు న్నాంఅగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించి చట్టంలో మార్పులు తేవడం శుభపరిణామం 26 ఏళ్ల తర్వాత చట్టాల్లో మార్పులు తేవడం సంతోషం..ఇవి చాలా అవసరమైన చర్యలు కాకినాడ జిల్లా వేట్లపా ళెంలో ఇటీవల టపాసుల తయారీ కేంద్రంలో ప్రమాదం జరిగి 23 మంది ప్రాణాలు కోల్పోవడం చూశాం నిజామాబాద్ ఫర్నీచర్ షాపు ప్రమాదంలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు కర్నూలు బాలాజీ నగర్ లో కూలర్ల తయారీ ఫ్యాక్టరీలోనూ ప్రమాదం జరిగిందిహైదరాబాద్ ప్రగతినగర్ ఫర్నీషాపు దగ్ధమైపోవడం కూడా చూశాంగుంటూరు బస్టాండ్ లోనూ ప్రమాదం చోటుచేసుకుంది ఆల్వాల్ లో కార్ల షోరూమ్ లో జరిగిన ప్రమాదాన్ని కూడా చూశాం ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ చట్టంలో మార్పులు అవసరం అమరావతితో పాటు ప్రతి ప్రాంతంలో ఎత్తైన భవంతులు వెలుస్తున్నా.. అనుమతుల విషయంలో ఇంకా పాతచట్టాలే ఉండటం సరికాదు ఎన్వోసీల జారీ, అనుమతుల మంజూరులో పారదర్శకత, వేగవంతం చేయడం శుభపరిణామం అదే సమయంలో ఫైర్ సేఫ్టీ అనుమతుల మంజూరులో కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాను .

ఎమ్మెల్యే చొరవతో ఖాజానగర్‌లో జంగిల్ క్లీరెన్స్

బుచ్చి మార్చి 4 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని ఖాజానగర్‌లో మసీదు వద్ద, ఖాజానగర్‌లో,ఉర్దూ హైస్కూల్ వెనుక పిచ్చి మొక్కలు,మరియు విష సర్పాటలు వస్తున్నం దువల్ల కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చైర్‌పర్స న్ మోర్ల సుప్రజా మురళీ ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ కమీషనర్ డి.బాలకృష్ణా జెసిబి పంపించి జంగిల్ క్లీరెన్స్ చేపట్టడం జరిగింది. విషయం తెలియజేసిన వెంటనే స్పందించినందుకు ఎమ్మెల్యేకి,చైర్‌పర్స న్ మోర్ల సుప్రజామురళీకి,కమలాకర్‌రెడ్డికి, కమీషనర్ బాలకృష్ణకు మైనార్టీ నాయకురాలు షేక్.ఫర్వీనా ధన్యవాదాలు తెలిపారు.

శనగ తోట వద్దకాపలాదారుడు పై దాడి

చిల్లకూరు,మార్చి4,ప్రభాతవార్త:మండలంలోని కనుపూరు గ్రామపంచాయతీ పరిధిలో ఓ శనగ తోట వద్ద కాపలాదారుడుగా ఉన్న తాటిబోయిన రవీంద్ర అతని భార్య కృష్ణవేణిలను గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి కారులో ప్రవేశించి నిద్రిస్తున్న రవీంద్ర అతని భార్య పై దాడి చేయడం జరిగింది గాయపడిన వారిని గూడూరు ప్రాంతీయ వైద్య శాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు రవీంద్ర భార్య కృష్ణవేణి నిండు గర్భవతి కావడంతో మహిళలని కూడా చూడకుండా దాడి చేసారు. చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమో దు చేసి దర్యాప్తుపడుతున్నారు.

ఆటల పోటీలలో పాల్గొని దిగ్విజయం చేయండి ఏపీఎన్జీవోస్ మహిళా విభాగం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 4, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా ఏపీ ఎన్‌జిజిఓస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా మార్చి 6, 7 తారీఖులలో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరుపుతున్న ఆటల పోటీలకు నెల్లూరు జిల్లా మహిళా ఉద్యోగులు అందరూ హాజరై ఆటల పోటీలలో పాల్గొని దిగ్విజయం చేయాల్సిందిగా ఏపీ ఎన్జీ జి ఓస్ మహిళా చైర్ పర్సన్ యల్. నవోదయ, కన్వీనర్ జి లక్ష్మి తెలియజేశారు. అదే విధంగా మార్చి 8 తేదిన ఎన్‌జిజిఓస్ హోమ్ నందు జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని బహుమతులను పొందవలసినదిగా కోరారు.

తెప్పోత్సవంలో అపశృతి పరుగులు తీసి ప్రాణాలతో బయటపడ్డ ఉభయకర్తలు

బిట్రగుంట మార్చి 4 ప్రభాతవార్త బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం రాత్రి జరిగిన తెప్ప ఉత్స వంలో అపశృతి చోటు చేసుకుంది. తెప్పోత్సానికి సంబంధించిన బోటులో పరిమితికి మించి ఉభయకర్తలతో పాటు ఎక్కువమంది ఎక్కడంతో బోటు ఒవక్క కు ఒరిగి పోయింది. దీంతో అందరూ క్షేమంగా ప్రాణాలతో బయటపడ్డారు. ప్రతి ఏడాది జరిగే బ్రహ్మోత్స వాల్లో రథోత్స వంలో అపశృతి చోటు చేసుకోవడం జరుగుతుండడంతో ఏడాది రథోత్స వం విజయవంతంగా జరిగి తెప్పోత్స వంలో అపశృతి చోటు చేసుకోవడం భక్తులు విస్మయం చెందారు.

పట్టపగలు రోడ్డు విస్తరణ గ్రావెల్ చోరీ

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : కావలి ఉదయగిరి రోడ్డులో రోడ్డు విస్తరణ కోసం తరలించిన గ్రావెల్‌ను కొందరు ఆక్రమార్కులు ట్రాక్టర్‌లతో తీసుకెళ్ళి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రావెల్ దోపిడిని ప్రశ్నించిన స్థానికులపై దోపిడి దారులు, ట్రాక్టర్ యజమానులు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అయితే పర్యవేక్షించాల్సిన నేషనల్ అథారిటి అధికారులు పట్టించుకోకపోవడంతో దోపిడిదారులకు వరంగా మారినట్లు తెలుస్తొంది. రోడ్డు విస్తరణ కోసం తీసిన గ్రావెల్‌ను నేషనల్ అథారిటి వారు భ్రపరచి ప్రజా ఉపయోగాలతో పాటు, రోడ్డు పక్క ఉన్న గుంతలు పూడ్చేందుకు ఉపయోగించాలి. అటువంటి ప్రయత్నాలు అధికారులు చేయకపోవడంతో దీనిని ఆసరగా తీసుకొన్న దొంగలు ట్రక్కు రూ.1200నుంచి 1500ల వరకు అమ్ముకుంటున్నారు. బహిరంగంగా పట్టపగలే దొంగతనం చేస్తుంటే అధికారులు మౌనం పాటించడం పట్ల స్థానికులు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విధులతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

నెల్లూరు క్రైమ్, మార్చి 4, ప్రభాతవార్త: ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజాసేవకే అంకితమైన పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ అజిత వేజెండ్ల సూచించారు. మహిళా సాధికార వారోత్స వాలలో భాగంగా స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు, అపోలో హాస్పిటల్స్, పెన్నా హాస్పిటల్స్ సహకారంతో ప్రముఖ వైద్య నిపుణులచే ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం,సమాజం బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు.పోలీసులు నిత్యం విధి నిర్వహణలో 24 గంటలు డ్యూటీ చేయడంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం,నిర్లక్ష్యం చేయడం వంటివి చేస్తుంటారని, వారందరికీ ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా హెల్త్ చెకప్ చేయించుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్త గా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సరైన అవగాహన లేకపోవడంతో కొందరు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ పిజీషియన్, గైనకాలజీ, ఫిజీషియన్ వంటి విభాగాలలో ప్రముఖ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహణ,ఉచితంగా మందులు అందచేశారు.ఈ వైద్య శిబిరంలో 212 మంది మహిళా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మెగా వైద్య శిబిరంకు వచ్చిన అపోలో హాస్పిటల్, పెన్నా హాస్పిటల్స్ వైద్యులని ఎస్పీ మేమేంటోతో సత్కరించారు. నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష,ఏఆర్ డిఎస్పీ చంద్రమోహన్‌ల అద్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ అఖిలేష్, వైద్యులు డా.శిరీష,డా.శ్రావణి,డా.అమరేంద్రకుమార్,డా. పరంజ్యోతి, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు, మహిళా డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు మన ఆలోచనలను శుద్ధి చేసుకునే, మన ప్రవర్తనను సరిచేసుకునే సమయం షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త–విద్య : చెన్నై నగరంలోని గ్రీమ్స్ రోడ్‌లో ఉన్న అపోలో హాస్పిటల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించిన అపోలో హాస్పిటల్స్ యాజ మాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందించి, అందరినీ ఒక వేదిక

పైకి తీసుకువస్తాయని పేర్కొన్నారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదని, ఇది మన ఆలోచనలను శుద్ధి చేసుకునే సమయం, మన ప్రవర్తనను సరిచేసుకునే సమయం అని ఆయన అన్నారు. ఈ పవిత్ర మాసం మనకు సహనం, కరుణ, పరస్పర గౌరవం వంటి విలువలను నేర్పుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రంజాన్ మనకు పేదవారిని గుర్తు చేసుకోవాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని గుర్తు చేస్తుందని తెలిపారు. సమాజంలో ప్రేమ, ఐక్యత, సోదరభావం పెరగాలని ఈ మాసం సందేశం ఇస్తుందని అన్నారు. ఇక్కడ నిర్వహించిన ఈ ఇఫ్తార్ కార్యక్రమం కూడా మత సామరస్యం, ఐక్యత, పరస్పర గౌరవానికి మంచి ఉదాహరణగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో మనం చేసే ఉపవాసాలు, ప్రార్థనలు, సత్కార్యాలను అల్లాహ్ స్వీకరించాలని ప్రార్థిస్తూ, అల్లాహ్ తాలా అందరికీ ఆరోగ్యం, శాంతి, సంతోషం ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో చెన్నై రీజియన్ అపోలో హాస్పిటల్ సీఈవో ఇలాన్, గ్రీమ్స్ రోడ్ అపోలో హాస్పిటల్ సీఈవో నవీన్, అల్ అజాన్ అరబ్ యూనివర్సిటీ చైర్మన్ మొయినుద్దీన్, డా. జమీల్ తదితరులు పాల్గొన్నారు.

ఏపిపిగా వేణుమాధవ్ నియామకంపై హర్షం

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడర్‌గా కావలి కోర్టులో సీనియర్ న్యాయవాధిగా పనిచేస్తున్న బెల్లంకొండ వేణుమాదవ్‌ను ప్రభుత్వం నియమించడంపై కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏజిపిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం వేణుమాదవ్ చాంబర్‌కు వెళ్ళి శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాలకొండరెడ్డి మాట్లాడుతూ వేదుమాదవ్ గత 25సంవత్స రాలనుంచి కావలి కోర్టులో విశిష్టమైన న్యాయ సేవలు అందిస్తున్నారని తెలిపారు. గతంలో ఈయనను ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించిన విషయం గుర్తు చేశారు.

బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటం ఏర్పాటు

బుచ్చి మార్చి 4 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ ఏరియాలోని కట్టుబడిపాళెంలో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌లో భారతీయ జనతాపార్టీ అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్ ఆధ ర్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్‌కు కోటి 16 లక్షలు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగింది. ఈకేంద్రానికి నిధులు

కేంద్రం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు కాసాశ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్‌బాబు, కోపరేటీవ్ బ్యాంకు సభ్యులు మాచవరం శ్రీనివాసులు,ఓబిసి మోర్చ తిరుపతి ఇంచార్జి గంజం పెంచల ప్రసాద్, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి మహేష్‌నాయుడు,అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యాక్షురాలు జడపల్లి రమణమ్మ, జిల్లా కార్యదర్శి గాలి లక్ష్మీకుమారి,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ళ నరసింహులు, అర్బన్ బిజెవైఎం అధ్యక్షులు తానా మణికంఠ,అర్బన్ ఉపాధ్యాక్షులు సందల నాగేశ్వరావు, గుంజి సుధాకర్, గంగపట్నం శ్రీనివాస్‌తేజా, జడపల్లి రమణయ్య, అర్బన్ బిజెవైఎం నాయకులు మహిమలూరు శ్రీనివాసులు, సతీష్,మావిళ్ళ శ్రీనివాసులు,ఊకోటి శశి, స్దానికులు పాల్గొన్నారు.

డైలీ కార్మికులకు మూడునెలల జీతాలు ఇవ్వాలి

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : కావలి పట్టణంలో డైలీ పారిశుద్ధ్య కార్మికులకు మూడునెలల నుంచి జీ తాలు రాలేదని వెంటనే ఇవ్వాలని బుధవారం కార్మి కులు మున్సి పల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సం దర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో

డైలీ కార్మికులుగా సుమారు 800మంది పనులు చేస్తు న్నారని వీరిందరికి పదివేలు కూడా సక్రమంగా రావడం లేదన్నారు. మున్సి పల్ అధికారులు ప్రతినెలా ఇవ్వకుండా రెండు, మూడు నెలలకు ఒక్కమారు ఇస్తుండడంతో పూట గడవక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. వీరికి ప్రతినెల జీతాలు ఇవ్వాలని సంబంధిత అధికారులకు పలుసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. వీరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సూచించారు. ప్రతి కార్మికునికి యూనిఫాం, సబ్బులు, కొబ్బరినూనె ఇతర వస్తువులు ఇవ్వాలన్నారు. వీరి సమస్యలు పరిష్కరించకపోతే దశల వారీగా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.మధుసూదన్‌రావు, యూనియన్ నాయకులు జయబాబు, ఎం.బాలయ్య, దేవరపల్లె శీనయ్య, పల్లెపాట అనిత తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

సియం చంద్రబాబు నివాసంలో విందులో కురుగోండ్ల రామకృష్ణ

రాపూరు, మార్చి 4, ప్రభాతవార్త : రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాడేపల్లిలోని తన నివాసంలో మంగళవారం రాత్రి ఇచ్చిన ఆత్మీయ విందు కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట విద్యా,ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ బాబు ఎమ్మెల్యే కురుగోండ్ల రామ కృష్ణనుసాదరంగా ఆహ్వానించారు. కురుగోండ్ల రామకృష్ణ నారా లోకేష్ బాబుకు గణేష ప్రతిమను బహుకరించారు. జిల్లా మంత్రు లు, ఎమ్మె ల్యేలు ,ఎమ్మెల్సి లతో కలసి విందు కార్యక్రమంలో కురుగోండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

– సమగ్ర శిక్ష ఉద్యోగులు

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు మార్చి 6వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఆర్‌పిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రతను కల్పించాలన్నారు. అనంతరం వేతనాల పెంపు, సేవా నిబంధనలు, క్రమబద్ధీకరణ కనీస టైం స్కేల్ అమలు చేయాలన్నారు. అనంతరం చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లేందుకు సెలవు ఇవ్వాలని ఎంఈవో రవీంద్ర బాబుకి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, పెంచలయ్య, స్వర్ణ లత, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

– సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం అని గూడూరు సీపీఐ నియోజవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గూడూరు నియోజకవర్గ సమితి సమావేశంలో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం ఎర్రజెండా అవసరమని తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందన్నారు. మెడికల్ మాఫియా పై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అదే విధంగా పేదలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నివేశ స్థలాలు, ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్మికులు, కర్షకులు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. గూడూరు సీపీఐ పట్టణ కన్వీనర్‌గా సునీల్, కో కన్వీనర్‌గా నారాయణను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. అనంతరం పలువురికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఇన్సాఫ్ నాయకులు జమాలుల్లా, వెంకటేష్, మోహన్, చైతన్య రెడ్డి, భార్గవ్, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

నావూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పొదలకూరు, మార్చి 4, ప్రభాతవార్త : పొదలకూరు మండల పరిధిలోని నావూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్య వాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఓ మాట్లాడుతూ ప్రస్తుతం సాగులోని వరిపంటను పరిశీలించారు. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరగటం వలన వరి పంటలో నల్లి వ్యాపించి ఉందని గుర్తించారు. నల్లి నివారణకు ప్రొఫెనోఫాస్ 50 శాతం ఈసి లీటరు నీటికి 2 మీ లీ కలిపి పిచికారీ చేయుట వలన వరి పంటలో నల్లిని నివారించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా పొలం కల్గిన ప్రతి రైతు రైతు విశిష్ట గుర్తిపు కార్డు కల్గి ఉండాలని, భవిష్యత్‌లో అన్ని వ్యవసాయ సబ్సిడీలు, విత్తనాలు, ఎరువులు, అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్,బ్యాంక్ నందు రుణాలు రైతు గుర్తింపు కార్డు ఉన్న రైతులకు మాత్రమే లబ్ది చేకూరును కనుక అందరూ రైతుసోదరులు మీ వ్యవసాయ భూమి కల్గిన పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు నమోదు చేసుకోవాలి.అదేవిగంగా క్యాబ్ తరహాలో డ్రోన్స్ మరియు వ్యవసాయ పనిముట్లు ఆన్లైన్లో అద్దెకు బుక్ చేసుకోవటానికి ఉబరైషన్స్ ఆఫ్ డ్రోన్స్ అనే యాప్ గూగుల్ ప్లే స్టోర్ నుండి ఇన్ స్టాల్ చేసుకొని బుక్ చేసుకోవటం వలన వ్యవసాయ సాంకేతిన టెక్నాలజీ సేవలు పొందవచ్చు అని డి ఎఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఓ ఆఫీస్ ఏడిఏ నర్సోజి రావు, మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్, ఏఈఓ రాజ మోహన్ రెడ్డి, శ్రీకాంత్, విఏఏలు మమత, ఇంద్రజ, చెన్నారెడ్డి పల్లి సర్పంచి సుబ్బారెడ్డి, ఛాంపియన్ రైతులు మూలి పిచ్చిరెడ్డి, కునం మస్తానయ్య, రైతులు కోడూరు పెంచాల నారాయణరెడ్డి, పాడికొండల చిన్న హాజరతయ్య,నల్లబోతు మల్లికార్జున, మోహన్, బెల్లంకొండ జగన్ మోహన్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

– స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త –వైద్యం : డాక్టర్ బీరం రాజేంద్ర రెడ్డి ప్రముఖ కంటి వైద్య నిపుణులు వారి ఆధ్వర్యంలో మోడరన్ హోమియో హాస్పిటల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా మాజీ మేయర్ నందిమండల భానుశ్రీ, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ షాబీర్ ఖాన్ ప్రారంభించారు. పలువురికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరం అయిన వారికి ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వాహకులు డాక్టర్ షేక్ సిరాజ్, హోమియో వైద్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 60 మందికి పైగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరంను వినియోగించుకున్నారు. ఇటువంటి వైద్య శిబిరాలు రాబోవు రోజుల్లో మరిన్ని నిర్వహిస్తామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూర్‌భాషా సంఘాల నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు ఖాదర్ భాషా, సుభాన్ భాషా, బాబర్ జాన్, మస్తాన్ కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్‌అసోసియేషన్ నాయకులు సుకన్య, భాను కిరణ్, ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాల మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులు అభ్యంతరాలను తెలియజేయండి

నెల్లూరు, మార్చి 4 ప్రభాతవార్త – వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో చేపట్టిన ఉద్యోగ నియామకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరిశీలనకు హాజరు కావాలని డీఎం అండ్ హెచ్ఓ వి.సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్‌ఎం నందు ఖాళీగా ఉన్న ఆడియోలజిస్ట్ కంస్పీచ్ థెరపిస్ట్, చైల్డ్ సైకాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎస్‌పీ నెల్లూరు.ఏపీ.జీవోవీ.ఇన్/నోటీస్/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో సరిచూసుకోవాల్సిందిగా తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఈనెల 05.03.2026, 06.03.2026 తేదీలలో ఉదయం 10.30 గంటల నుంచి 5గంటల లోపల నెల్లూరులోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయానికి విచ్చేసి అభ్యంతరాలను తెలియజేయాల్సిందిగా ఆ ప్రకటనలో తెలిపారు.

పొగాకు బ్యారన్‌లలో మోతాదుకు మించి పొగాకు కర్రలు వేయరాదు

కలిగిరి, మార్చి 4, ప్రభాతవార్త ; రైతులు పండించిన పొగాకు పంట రంగు నాణ్యత రావాలన్నా, పొగాకు కాల్పు సరిగా ఉండాలన్నా, రైతు నష్టపోకుండా ఉండాలన్నా బోర్డు అధికారుల సూచనలు పాటించడమే కాకుండా, పొగాక బ్యారన్లో 1000కి మించి పొగాకు కర్రలు వేయ రాదనికలిగిరి పొగాకు బోర్డు అధికా రులు తెలిపారు.బుధవారం బోర్డు పరిదిలోని దుత్తలూరు లక్ష్మీపురం,కమ్మవారిపాలెం,రాచవారిపల్లె గ్రామా లలో పర్యటించి అక్కడి పొగాకు రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు రైతులతో మాట్లాడుతూ ఈసంవత్సరం పొగాకుపంట ప్రపంచ వ్యాప్తంగా అత్యదికంగా పండించడం జరిగిందన్నారు. అందువలన అందర్జాతీయ పరంగా పంటకు అధిక ధర రాకపోవచ్చన్నారు.అలాగే మన రాష్ట్రంలో పొగాకు పంట విస్తీర్ణానికి మించి సాగు చేయడం జరిగిందన్నారు.అందుచేతనే మార్కెట్‌కు తగినట్లు నాణ్యత ఉన్న పంటనుమాత్రమే పండించాలన్నారు. దీనికోసం బోర్డు అధికారుల సూచనలు తప్పక పాటించా లన్నారు .పొటాష్ అత్యదికంగా పంటకు వేయాలని , అవసరం మేరకే పురుగు మందులు వాడాల న్నారు. అంత రసేద్యాలు చేయించాలని ఆకులు పక్వానికి వచ్చినవి మాత్రమే రేల్చడం, పండిన ఆకును వదిలే యాలన్నారు.బ్యారన్‌లలో కాల్పుకు వెయ్యికర్రల లోపలే వేయాలన్నారు.బారన్ ఫైర్ యాక్సిడెంటు కాకుండా చూడాలన్నారు. ఇందుకోసంఇనుప జాలర్‌ను ఉపయోగించాలని,క్యారోమీటర్లను అమర్చాల న్నారు. బ్యారన్‌నుండి దించిన కర్రలను టార్పాల్ పట్టలపైనే వేయాలన్నారు.ప్రస్తుతం పొగాకు పండించే కొనిన భూముల్లో పొగాకుమల్లె కనిపిస్తుందని, ఇలాంటి భూముల్లో వచ్చే సంవత్సరం పంట మార్పిడి చేయాలన్నారు.లేదంటే పొగాకు మల్లెని నయంత్రించలేమన్నారు. ఈ క్యాక్రమంలో కలిగిరి పొగాకు బోర్డు వేలం నిర్వాహణాధికారి జి. రాజ శేఖర్,టంగుటూరుఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్ర,కలిగిరి బోర్డు ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్,ఐటిసి ప్రతినిది వెంకటేశ్వరరావు,సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

కోట, మార్చి 4 ప్రభాతవార్త : కోటలో బుధవారం అక్షరాంధ్ర కార్యక్రమంలో నమోదైన అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఎపిఎం అనిల తనిఖీ చేశారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 2,236 మంది నిరక్షరాస్యులకు, పొదుపు మహిళలకు, ఉపాధి కూలీలకు లెక్కలు చూడటం, రాయడం, చిన్నచిన్న పదాలు చదవడం, రాయ డం నేర్పించారు. 190 కేంద్రాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చారు. ఇందులో భాగంగా వీరందరికీ పరీక్షలు నిర్వహించారు.

ఏఐపై అవగాహన పెంచుకోవాలి

కోట, మార్చి 4 ప్రభాతవార్త : అన్ని రంగాల్లో విభాగాల మాదిరిగానే మార్కెటింగ్‌లోను ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్స్ పెరుగు తున్నాయని, ఆ దిశగా ఏఐపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఏపీఎస్ఎస్‌డిసి రిసోర్స్ పర్సన్ కెపి హర్షిణి అన్నారు. కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఇసిఇ విభాగంలో ఏఐ ఆధారిత ఎలక్ట్రానిక్స్ మరియు రోబోటిక్స్‌పై శిక్షణా తరగతులు జరిగాయి. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా హర్షిణి మాట్లాడుతూ విద్యార్థులు ఏఐ ఆధారిత సాంకేతికతను రోబోటిక్స్ అనువర్తనాలు వినియోగంపై వివరించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్, కస్టమర్ సపోర్ట్ సర్వీసులు, మార్కెటింగ్ రీసెర్చ్ వంటి విభాగాల్లో ఏఐ టూల్స్ వినియోగంలోకి వస్తాయన్నారు. ఆయా రంగాల్లో అడుగు పెట్టాలంటే ఏఐ వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టాలన్నారు. అడ్వాన్స్‌డ్ డేటా, అనలటిక్, హైపవర్ పర్సనలైజేషన్, వర్చువల్, అసిస్టెంట్ వంటి విభాగాల్లో పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, డీన్ హరనాథరెడ్డి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ కె.నాగిరెడ్డి, సమన్వయకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

కోట, మార్చి 4 ప్రభాతవార్త : కోట మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న సర్వేయర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. బుధవారం తహశీల్దార్ కె.జయజయరావుకు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. తమకు జీతాలు పెంచాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, సీనియర్లను గ్రేడ్లుగా విభజించాలని, రీసర్వే జరుగుతున్న నేప థ్యంలో ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలని వారు కోరారు.

చౌకచర్ల రెవెన్యూ గ్రామసభలో ఏడు అర్జీలు

విడవలూరు,మార్చి4ప్రభాతవార్త: మండలంలోని చౌక చర్ల పంచాయతీ నందు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ రెవిన్యూ మొదటి గ్రామసభ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులు భూమిలో సర్వే చేయుటకు 2,మోటేషన్ 3, భూమిలో వివరణ మార్పు2 అర్జీలను తహశీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ సభలో వచ్చిన ప్రతి అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరిస్తామన్నారు. ఈ గ్రామ సభలో ఈనెల 11,18, 25 తేదీల్లో కూడా నిర్వహిస్తాం ప్రతి రైతు స్వచ్ఛందంగా వారి సమస్యలను తెలుపుకొని పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ సలాం, వీఆర్వో శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

కొండ బిట్రగుంట తిరునాళ్లకు, వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం

బిట్రగుంట మార్చి 4 ప్రభాతవార్త : బోగోలు నుండి కొండ బిట్రగుంట వెళ్ళు మార్గంలో రోడ్డు ప్రమాదం మంగళవారం రాత్రి జరిగింది..ఆటో, ద్విచక్ర వాహనం డీకొని అక్కరాజు వారి కండ్రికకు చెందిన, గుర్రం శ్రీరామ్, మన్నం, అవినాష్ లు గాయపడ్డారు.. బోగోలు కు చెందిన వ్యక్తి ఆటో నడుపుతూ ఎదురుగా వస్తున్న, ద్విచక్ర వాహనదారులను ఢీకొనడంతో, ఈ ప్రమాదం, చోటు చేసుకున్నట్లు స్థానికులు, తెలిపారు.. బైక్ పై వస్తున్న యువకులకు, తీవ్ర గయాలు కావడంతో, చికిత్స నిమిత్తం, కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు .

తప్పనిసరిగా గళ్ల పరీక్షలు నిర్వహించుకోవాలి



కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా టీబీ, ఎయిడ్స్, లెప్రసీ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి ఆకస్మికంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైతే రెండు వారాలు మించి ఎడతెరపి లేని దగ్గు, కపం పడడం, ఆకస్మికంగా బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే అటువంటి వారు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్దారణ పరీక్షలను తప్పక చేయించుకోవలన్నారు. ఒకవేళ నిర్ధారణ పరీక్షల్లో క్షయ వ్యాధి ఉందని తేలితే దీనికి సంబంధించి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బలవర్ధకమైన నాణ్యమైన క్షయ నివారణ మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు కూడా 60 సంవత్సరాలు దాటిన ప్రతి రోగికి తప్పనిసరిగా గళ్ల పరీక్ష చేసేలా సంబంధిత వైద్యులు తగు చొరవ తీసుకోవాలన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం క్షయ వ్యాధి దాదాపు కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ద్వారా బలవర్ధకమైన, ఖరీదైన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి వైద్యాధికారి నిరంజన్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యం, విజయ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులకు సత్కారం దుప్పట్లు, విద్యా సామాగ్రి పంపిణీ

తోటపల్లి గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త : మండలంలోని మాచర్లవారి పాలెంలో ఎన్‌డిఆర్ సంస్థ అధినేత నాయుడు ఆదికేశవుల రెడ్డి తన తల్లి నాయుడు నాగేశ్వరమ్మ 6వ వర్ధంతిని పురస్క రించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్లవారి పాలెంలోని నాయుడు దశరథ రామిరెడ్డి ప్రాథమిక పాఠశాల, నక్కవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. విద్యార్థులందరికీ, విద్యా సామాగ్రి, దుప్పట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని వృద్ధులకు కూడా దుప్పట్లు అందజేశారు. అనంతరం గ్రామస్తులతో సహపంక్తిలో కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆది కేశవులరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. నాయుడు ఆదికేశవుల రెడ్డి మాట్లాడుతూ జనవరి 3న తన తండ్రి నాయుడు దశరథరామిరెడ్డి వర్ధంతి వేడుకలను తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించామని తెలిపారు. ఈ సంవత్సరం తన తల్లి నాగేశ్వరమ్మ వర్ధంతిని స్వగ్రామ పాఠశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు ఎదిగి తోటపల్లి గూడూరు నాయుడు దశరథరామిరెడ్డి జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేసేలా తన వంతు సహకారం అందిస్తానన్నారు. మాచర్లవారి పాలెం గ్రామాన్ని దత్తత తీసుకున్నానని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌకచర్ల రెవెన్యూ గ్రామసభలో ఏడు అర్జీలు : తహశీల్దార్

విడవలూరు,మార్చి4ప్రభాతవార్త: మండలంలోని చౌక చర్ల పంచాయతీ నందు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ రెవిన్యూ మొదటి గ్రామసభ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులు భూమిలో సర్వే చేయుటకు 2,మోటేషన్ 3, భూమిలో వివరణ మార్పు2 అర్జీలను తహశీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ సభలో వచ్చిన ప్రతి అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరిస్తామన్నారు. ఈ గ్రామ సభలో ఈనెల 11,18, 25 తేదీల్లో కూడా నిర్వహిస్తాం ప్రతి రైతు స్వచ్ఛందంగా వారి సమస్యలను తెలుపుకొని పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ సలాం, వీఆర్వో శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

కత్తితో మహిళపై దాడి

కోట,మార్చి4ప్రభాతవార్త: కోటమండలం కొత్తపట్నం గ్రామ పంచాయతీలోని వావిళ్లదొరువు గ్రామంలో బుధవారం ఇరు వర్గాల మధ్య జరిగిన వివాదంలో ఓ మహిళకు గాయాల య్యాయి .ఎస్ఐ పవన్‌కుమార్ కథనం మేరకు,వావిళ్ల దొరువులో విద్యుత్ స్తంభం నాటే విషయమై ఇరువర్గాల వారు ఘర్షణకు దిగారు. శిరీష అనే మహిళ సుశ్మితను కత్తితో చేతిపై నరికింది.దీంతో గాయపడిన సుశ్మితను కోట ప్రభు త్వాసు పత్రికి తరలించారు. ఎస్ఐ పవన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నా క్లయింట్ అయిన మొలకల కళావతి భర్త మొలకల బాబు, బుచ్చిరెడ్డిపాళెం గ్రామంలోని బాలక్రిష్ణ గిరిజన కాలనీలో నా క్లయింట్ పాస్‌పోర్ట్ నెం.E0521552 కంచర్ల కళావతి పేరు మీద పాస్‌పోర్ట్ ఆఫీస్ వారు జారీ చేసినారు. అది రెన్యూవల్ కోసం జెరాక్స్ తీయించడానికి పోగా జెరాక్స్ సెంటర్ నందు పాస్‌పోర్ట్ ఒరిజినల్ పోయినది. ఇది ఎవ్వరికి అయిన దొరికిన యెడల ఈ క్రింద అడ్రస్‌కి తెలియజేయగలరు.

సెల్: 9966345625

పొదుపు గ్రూపుల్లో మరింత అవగాహన పెంచాలి

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారిలో ఆర్థికాభివృద్ధిని, స్వయం ఉపాధిని గణనీయంగా పెంచేలా వీవోఏలు తగు చొరవ తీసుకోవాలని వెలుగు సీసీ మురళి అన్నారు. కోవూరులోని వెలుగు కార్యాలయంలో బుధవారం కోవూరు పరిధిలో ఉన్న వీవోఏలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పొదుపు మహిళ లక్షాధికారి కావాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా వారిలో ఆత్మస్థైర్యం నింపేలా వీవోఏలు దృష్టి పెట్టాలన్నారు. క్రమం తప్పకుండా రికార్డులను తయారు చేసుకునేలా చూడాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను స్వయం ఉపాధి రంగాలపై పెట్టేలా వారిలో అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు ఉన్నారు.

ప్రయోగశాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను బుధవారం పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసిన ఈ ప్రయోగశాలలో పాలు, మూత్రము, పేడ, రక్త పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఈ ప్రయోగశాలలో 3500 పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పాడి రైతులు ఈ ప్రయోగశాల సేవలను పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ జయపాల్, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనభ్యసిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్‌లో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో స్వచ్ఛత, పక్షోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ ఈ పక్షోత్సవాల సందర్భంగా కేంద్రాల పరిధిలో మౌలిక సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత, పిల్లల్లో పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పక్షోత్సవంలో భాగంగా తల్లులు ఇంటి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయమ్మ, నిర్మలాదేవి, మంజుల, మల్లీశ్వరి, ఆయాలు, తల్లులు ఉన్నారు.

ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యం మెండుగా ఉండాలి

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : ప్రతి బాలిక ప్రాథమిక దశ నుంచి ఆత్మస్థైర్యాన్ని మెండుగా ఉంచు కోవాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాల ప్రాంగ ణంలో బుధవారం ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ఆత్మరక్షణ వారోత్సవాల సందర్భంగా బాలికలకు ఆత్మరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లలో ఆత్మస్థైర్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆపద సమయాల్లోనూ,ఆకతాయిల వేధింపుల సమయాల్లోనూ స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ప్రతి బాలిక తమ ఆత్మ రక్షణకు గానూ మార్షల్ ఆర్ట్స్, తైక్వాండో వంటి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అనుకోని సమయాల్లో ఆడ పిల్లలు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. తమను తాము కాపాడుకోవాలనే దృడ సంకల్పం ప్రతి ఆడపిల్లలో తప్పక ఉండాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్న మార్షల్ ఆర్ట్స్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సం దర్భంగా కోవూరు ఎస్సై ముత్యాలరావు బాలికలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా కరాటే మాస్టర్ రాజేష్ పలు కరాటే ప్రదర్శనలను విద్యార్థుల చేత ప్రదర్శింపజేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం బాధాకరం

వెంకటాచలం మార్చి 4 ప్రభాతవార్త : గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం దారు ణమని చౌటపాలెం సహకార సంస్థ చైర్మన్ రావూరు రాధాకృష్ణ నాయుడు పేర్కొన్నారు. విలేకరుల సమా వేశం నిర్వహించి మాట్లాడుతూ నాకు నిడిగుంటపాలెం ఓటు హక్కు ఉందని మేము స్థానికులు ఏమి మా పెద్దలు చాలా సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్ గా పనిచేశారని నాకు శ్రీనివాసులు యాదవ్ కు ఎలాంటి వ్యక్తిగత కక్షలు లేవన్నారు. గ్రామంలో అభివృద్ధి చేస్తామంటే స్వాగతిస్తామని తెలిపారు. కంపెనీల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతర కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాధారెడ్డి నాగార్జున్ రెడ్డి, మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదుపు గ్రూపులో సంతకాల వివాదం

తోటపల్లి గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త : మండలంలోని ఈదూరు గ్రామంలో కామాక్షి పొదుపు గ్రూపు సభ్యురాలు కైతేపల్లి కవిత బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు తెలియకుండా గ్రూపులో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి తన సంతకాలు చేశారని పేర్కొన్నారు. 2025 డిసెంబర్ 18న స్త్రీనిధి కింద రూ.50 వేలును, 2026 జనవరిలో మరోసారి రూ.1 లక్షను డ్రా చేసినట్లు తనకు సమాచారం వచ్చిందని తెలిపారు. అయితే ఈ రెండు సందర్భాల్లోనూ సభ్యురాలిగా తన ఆమోదం లేకుండానే తన సంతకాన్ని ఉపయోగించినట్లు ఆమె వివరించారు. ఈ విషయంపై సంబంధిత గ్రామ సమాఖ్య ప్రతినిధిని ప్రశ్నించగా తగిన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆమె ఆరోపించారు. ఈ ఘటనతో పొదుపు గ్రూపు సభ్యుల్లో భయాం దోళనలు నెలకొన్నాయని చెప్పారు. ఇందుకు సంబంధించి ఏపిఎం మరియు ఇతర శాఖల అధికారులు స్పందించి సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కైతేపల్లి కవిత కోరారు.

అధికారిక హెల్ప్‌లైన్ సెంటర్‌గా రుద్రకోట పాలిటెక్నిక్ కళాశాల

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : రాష్ట్ర సాంకేతిక విద్యామండలి (ఎస్‌బిఈటిఈటి) ఏపి వారు విడుదల చేసిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్ టెస్టు 2026 ప్రకటన అనుగుణంగా రుద్రకోట, కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను అధికారిక హెల్ప్‌లైన్ సెంటర్‌గా నియమించడ జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియా బుధవారం ఓ ప్రకటనలోం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన మరియు పాలిసెట్ 2026 సంవత్సరానికి దరఖాస్తుచేసుకోవాలనుకునే వారు కళాశాలలో నేరుగా తమ ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. ఆన్‌లైన్ నమోదు పీజు చెల్లింపు, దరఖాస్తు నింపుటకు సంబందించిన పూర్తి మార్గదర్శకత్వం హెల్ప్‌లైన్ సెంటర్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. దరఖాస్తులు ఈనెల 3నుండి ప్రారంభించి ఏప్రిల్ 4వ తేది వరకు పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 25న ఉంటుందన్నారు. దరఖాస్తులు పూర్తి చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9912983434, 7981397400ద్వారా తెలుసుకోగలరని తెలిపారు.

అశ్వవాహనంపైన శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారు

బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాల స్వామి వారిసన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా అశ్వవా హనసేవ కన్నుల పండుగగా జరిగింది.స్వామి వారి అశ్వ వాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించు కున్నారు. ఉభయకర్తలుగా బానుబడి కృష్ణ కిషోర్, బానుబడి రాజకిషోర్, బానుబడి అనీల్ కిషోర్ వ్యవహరించారు .కార్యక్రమాలను ఆలయధర్మకర్త పెనకా ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.

అంగన్‌వాడీలపై దాడి అమానుషం

- వైసీపీ నాయకుడు పాదర్తి రాధాకృష్ణారెడ్డి

కోట, మార్చి 4 ప్రభాతవార్త ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని శాంతియుతంగా నిరసన తెలిపిన అంగన్‌వాడీలను ప్రభు త్వం దౌర్జన్యంగా పోలీసులతో అరెస్ట్ చేయడాన్ని వైసీపీ రాష్ట్ర పంచాయతీ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి ఖండించారు. ఆయన బుధవారం తన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీలను పాశవికంగా అరెస్టు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. అంగన్‌వాడీ మహిళల పట్ల మగ పోలీసులు అమానవీయంగా వ్యవ హరించిన తీరుపై హోం మం త్రిగా ఉన్న మహిళ సమాధానం చెప్పాలన్నారు. గతం లో అంగన్‌వాడీ కార్య కర్తలను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు మహిళల ఆగ్రహానికి గురయ్యా రని అన్నా రు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన ఆందోళనను అణచివేసేందుకు ప్రయత్నిం చిన చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాధాకృ ష్ణారెడ్డి హెచ్చరించారు. అంగన్‌వాడీలు నిద్రమత్తులో ఉండగా ప్రభుత్వం దుర్మార్గంగా అక్రమ అరెస్టులకు పాల్పడిందన్నారు.

దొడ్ల కోదండరామిరెడ్డి సహకారంతో విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని బెజవాడ బుజ్జమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో టిడిపి సీనియర్ నేత ,ప్రభుత్వ వై ద్య శాల డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి సహకా రంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పం పిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ముఖ్యఅతిధులుగా తహసిల్దారు అంబటి వెంకటే శ్వర్లు, ఎంఇఒ దిలీప్‌కుమార్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షా సామాగ్రిని అందజేశారు. పదోతరగతి పరీక్షలలో 580 పైగా మార్కులు సాధించిన వారికి 5 వేల రూపాయాలు నగదు బహుమతి అందజేస్తామని తహసిల్లారు వెంకటేశ్వర్లు ప్రకటించారు.బెజవాడ కృష్ణారెడ్డి సహకారంతో పాఠశాలలో మొదటి స్థానం దక్కించుకున్న విద్యార్థికి 10 వేలు రెండోవస్థానం సాధించిన వి ద్యార్థులకు 5 వేలు రూపాయాలు చొప్పున నగదు బహుమతి అందజేస్తామని బెజవాడ శ్రీనాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈసం దర్భంగా తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతు దొడ్లకోదండరామిరెడ్డి సహకారంతో పదో తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించడం సంతోషంగా ఉందన్నారు. దొడ్ల కోదండరామిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. పాంశాలలు ఉన్న 151 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఆ కాంక్షించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పోరేటు పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధిస్తు న్నారని గుర్తు చేశారు. పేద విద్యార్థులు చదు వుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుం దన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసు కొని పదోతరగతి లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాం క్షించారు. ఈకార్యక్రమంలో భాగంగా తహసిల్దారు వెంకటేశ్వర్లు మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలిం చారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యు రాలు సుజాత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

వైసీపీ నీఛ రాజకీయాలు మానుకోవాలి

కోట, మార్చి 4 ప్రభాతవార్త వైసీపీ రాజకీయ లబ్ధి కోసం డైవర్షన్ పొలిటిక్ చేస్తుం దని కోట పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ షంషుద్దిన్ ఆరోపించారు. ఆయన బుధ వారం విలేఖరులతో మాట్లాడుతూ ఫేక్ వీడియోలతో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడిని ఇబ్బందుల పాల్జేయడం మంచిది కాదన్నారు. టిటిడి పాలన వ్యవహారాల్లో పారదర్శకంగా, నిజాయితీగా బిఆర్ నాయుడు విధులు నిర్వహిస్తున్నారని, చూడలేని వైసీపీ ఇలాంటి అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో టిటిడిలో జరిగిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ఛైర్మన్ బిఆర్ నాయుడిపై కక్ష్యగట్టారని అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, ఆ నివేదికను ప్రభుత్వానికి పంపడంతో, ప్రభుత్వం అధ్యయనం చేసి నాటి పాలకవర్గ సభ్యులు, అధికారుల పాత్రపై విచారణ కోసం వన్‌మ్యాన్ కమిషన్‌ను నియమించిందని అన్నారు. కమిషన్ విచారణ చేపట్టిన సమయంలో తమ పాపాలపై మరిన్ని ఆధారాలు వెలుగులోకి వస్తాయని గ్రహించిన వైసీపీ డైవర్షన్ పొలిటిక్స్‌కు దిగుతోందన్నారు.

వైభవంగా రథోత్సవం

బిట్రగుంట మార్చి 4 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెం కటేశ్వర స్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎలాంటి అవాంఛనీయుల సంఘ టనలు జరగకుండా రథోత్సవాన్ని కొండబిట్రగుంట, పాత బిట్రగుంట పురవీధుల్లో నిర్వహించారు. భక్తులు ఉత్సాహంగా గోవింద నామస్మ రణతో రదాన్ని లాగారు. కావలి డి.ఎస్.పి శ్రీధర్ పర్యవేక్షణలో ఆల య ధర్మకర్తల మండల చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి కార్యనిర్వాహణా ధికారి ఆరవరాధాకృష్ణ, ఉభయ కర్తలు దేవరాల సుబ్రహ్మణ్యం దం పతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మొదలైన జనాభా గణన లెక్కల ప్రక్రియ పై అవగాహన ; తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి,

కొడవలూరు,మార్చి 4 ప్రభాతవార్త:మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులు, వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బందికి అవ గాహన కార్యక్రమం తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జనాభా గణన అనే పదం లాటిన్ పదం ఖిసెన్సేర్ఖి నుండి వచ్చింది, దీని అర్థం అంచనా వేయడం, రేటు వేయడం అందువల్ల జనాభా గణనను ఒక నిర్దిష్ట సమయంలో, జనాభా గ్రాఫిక్, ఆర్థిక మరియు సామాజిక డేటాను సేకరించి మొత్తం ప్రక్రియగా తయారు చేయాలని వివరించి తెలిపారు. జనాభా గణన అనేది ఒక నిర్దిష్ట సమయంలో దేశ జనాభా మరియు గృహాల స్నాప్‌షాట్‌ను అందిస్తుంది.ఇది ఒక నిర్దిష్ట సమయంలో దేశ జనాభాను మాత్రమే కాకుండా ఆర్థిక, సామాజిక మరియు సాంస్క ృతిక ప్రొఫైల్‌ను కూడా చూపిస్తుంది. కాబట్టి గ్రామం మరియు వార్డు స్థాయిలో ప్రాథమిక డేటా యొక్క ఏకైక అందుబాటులో ఉన్న మూలం ఇది. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జనాభా పూర్తి వివరాలు సేకరణ చేసి ప్రక్రియ తయారు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి ,ఏఎస్ఓ గాయత్రి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

7 న జిల్లా విలువిద్య క్రీడాజట్ల ఎంపికలు

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త–విద్య : 7 న నగరంలోని స్తానిక ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆల యం సమీపంలోని లిట్టిల్ ఏంజెల్స్ అర్చరీ అకాడమీలో 15 వ ఎస్టీపీసీ మినీ అండర్ 15, 7 వ ఎస్టీపీసీ కిడ్స్ అండర్ 13, 2 వ ఎస్టీపీసీ కిడ్స్ అండర్ 10 అర్చరీ జట్ల ఎంపికలనిని4వ హించనున్నామని జిల్లా అర్చరీ అసోషియేషన్ అధ్యక్ష కార్యదర్సులు పల్లం రెడ్డి శ్రీహర్ష , పావురాల వేణులు బుదవారం ఓ ప్రకట నలో తెలిపారు . ఈ పోటిల్లో పాల్గొనేవారు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తొ ఎంపికలకు హాజరుకావాలని వారు కొరారు . మరిన్ని వివరాలకు 9441955334 నెంబరు కి కాల్ చేయాలన్నారు .

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ

వింజమూరు, మార్చి 4, ప్రభాతవార్త వింజమూ రు మండల నూతన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పి. మోహన్ రూప బాధ్యతలను స్వీకరించారు. గతం లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేసిన మో హన్ రూప ఇటీవల జరి గిన బదిలీల్లో భాగంగా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వ హిస్తున్న ఆర్ఐ ఇమ్రాన్ బదిలీపై వెళ్లడంతో ఆమె నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మా ట్లాడుతూ తహసీల్దార్ సూచనలు, సలహాలు పాటిస్తూ మండ లంలోని రెవెన్యూ సమ స్యలను పరిష్క రిస్తానని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసే వీఆర్వోలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తా నని తెలిపారు. జిల్లా, డివిజనల్ రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థ వంతంగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని ఎస్కేఆర్ డిగ్రీ కళాశాలలో నీట్ ఎగ్జాం కొరకు వసతులను జిల్లా రెవెన్యూ అధికారి విజయ కుమార్‌తో కలిసి డిప్యూటీ డిఈఓ సనత్ కు మార్ పరిశీలించారు. ప్రిన్సిపాల్‌తో వస తుల గురించి చర్చించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

బాలికలకు ఆత్మ రక్షణ విద్య పై అవగాహన

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త గూడూరు అంతర్జాతీ య మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గూడూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్ పై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐలు శేఖర్ బాబు, శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపద సమయంలో తమని తాము రక్షించుకునేందుకు ఆత్మ రక్షణ విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్క రు కరాటే విద్యను నేర్చు కోవాలన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని ఎంచుకొని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పట్టణ ఎస్ఐ. మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

- బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ - వెయ్యి మంది పేద మహిళలకు చీరలు పంపిణి

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ అన్నారు. బుధవారం గూడూరు షాదీ మాంజిల్లో మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పదిహేడేళ్లుగా పేద ప్రజలకు సేవ చేయడం మామూలు విషయం కాదన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు చేసిన ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ. మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ గత పదిహేడేళ్లుగా పేద ప్రజలు కూడా రంజాన్ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నంతలో పేదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు అతిధులకు శాలువాలతో సన్మానించారు. అలాగే వెయ్యిమందికి చీరలు పంపిణీ చేశారు. ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు జమాలుల్లా షేక్ మాట్లాడుతూ పట్టణంలో ఎంతోమంది కోటీశ్వరులున్నా కొంతమందికి మాత్రమే ఆ భగవంతుడు సేవా చేసే భాగ్యం కల్పిస్తాడన్నారు. తండ్రి పేరుతో 17 ఏళ్లుగా రంజాన్ మాసంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించడం గొప్ప విషయమన్నారు. మానవ సేవే మాధవ సేవ అని ఇరుగు, పొరుగున ఉన్న పేదల కష్ట సుఖాలను పంచుకోవడం, ఆపన్నులను ఆదుకోవడం కూడా భగవంతుడికి సేవ చేయడం, ధ్యానం చేయడంతో సమానమన్నారు. పట్టణంలో అన్నదాన కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించినది మగ్దూమ్ భాయ్ అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేడు పట్టణంలో ఎంతోమంది అన్నదానం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు ఎల్వీ. సుబ్బయ్య, మైనారిటీ నాయకులు షేక్ కాలేషా, షబ్బీర్‌లు మాట్లాడుతూ ట్రస్ట్ తరఫున మగ్దూమ్ భాయ్ కేవలం అన్నదాన కార్యక్రమాలు, చీరల పంపిణి కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా అంగన్వాడీ స్కూల్స్, ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా సామాగ్రి, బ్యాగులు, ఫ్యాన్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారని, ఎంఎఫ్ ట్రస్ట్ సేవల్లో మగ్దూమ్ భాయ్ సతీమణితోపాటు ఇద్దరు కుమారుల కష్టం కూడా దాగి ఉందన్నారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మగ్దూమ్, గౌరవ అధ్యక్షురాలు ఫరీన, నాసిన భాస్కర్ గౌడ్, జమాలుల్లా,ఎల్ వి సుబ్బయ్య, సుధీర్, షేక్ షబ్బీర్, యస్దాని, జహీర్, బాబు, అర్షద్, సయ్యద్ అల్తాఫ్, ఇబ్రహీం, గయాజ్, కరిముల్లా, మస్తాన్ సాహెబ్, అబ్దుల్లా, ఆసిఫ్ సందాని, మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న జీవనశైలి.. పెరుగుతున్న బీపీ, షుగర్ సమస్యలు

- ముందస్తు జాగ్రత్తలతోనే ఆరోగ్య రక్షణ సాధ్యం

- మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ కే.పెంచిల ప్రసాద్

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త –వైద్యం వేగంగా మారుతున్న ఆధునిక జీవనశైలి మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫాస్ట్‌ఫుడ్ అలవాట్లు, వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలతో హై బ్లడ్ ప్రెజర్(బీపీ), డయాబెటిస్ (షుగర్)కేసులు రోజురోజుకు పెరు గుతున్నాయి. ముఖ్యంగా 30–40 ఏళ్ల వయసులోనే ఈ వ్యాధులు కని పించడం ఆందోళనకరం. అధిక ఉప్పు,నూనె, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయిబీపీ పెరుగుతుంది. అలాగే శారీక శ్రమ లేకపోవడం, అధిక బరువు పెరగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సరిగా ఉపయోగించలేక బయాబెటిస్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలిక ఒత్తిడి కూడా ఈ రెండు వ్యాధులకు ప్రధాన కారణం. బీపీ, షుగర్ మొదట్లో పెద్దగా లక్షణాలు చూపవు. కానీ నియంత్రణలో లేకపోతే గుండెపోటు, స్ట్రోక్, కిడ్నీ సమస్యలు వంటి తీవ్రమైన సమస్యలకు కారణమవుతాయి. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్ డాక్టర్ కే.పెంచిల ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలి మార్పులు బీపీ, డయాబెటిస్‌కు ప్రధాన కారణం. రోజుకు కనీసం 30 నిమిషాలు నడక, సమతుల్య ఆహారం, ఒత్తిడి నియంత్రణ, సరైన నిద్ర అలవాటు చేసుకుంటే ఈవ్యాధులను చాలా వరకు నివారించవచ్చు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం ఒక సారి బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు.

పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త –వైద్యం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశాలసారంగా బుధవారం నెల్లూరు జిల్లా విద్యుత్ భవన్‌లో పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కొందరు పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు హాజరయ్యారని ఆయన తెలిపారు. పలువురు వినియోగదారులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. టీపీగూడూరు సెక్షన్‌లోని వాటర్ బేస్ పారిశ్రామిక వినియోగదారులు ఆల్టర్నేటివ్ సప్లై కావాలని, ఒక వినియోగదారుడు పిటిలు చేంజ్ చేయాలని, ఒక వినియోగదారులు గతంతో పోలిస్తే ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఎంతో మెరుగ్గా ఉందని అభిప్రాయం వ్యక్తం చేయగా, రైల్వే శాఖ ప్రతినిధులు ఎల్‌సీ పీరియడ్‌లో ఎక్సెస్ ఎండీకి బిల్లు అవుతుందని తెలిపారు. పారిశ్రామిక వినియోగదారులకు ఏమైనా విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే, వారు నేరుగా విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించవచ్చని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ తెలిపారు. ఈ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించబడుతుందని, కాబట్టి పారిశ్రామిక వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వోల్టేజి సమస్యలు లేదా విద్యుత్ బిల్లులో ఏవైనా లోపాలున్న వెంటనే శాఖ దృష్టికి తీసుకువస్తే, వాటికి తగిన ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(టెక్నికల్) బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆత్మకూరు భాను నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కావలి బెనర్జీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోవూరు రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్, ట్రాన్స్‌ఫార్మర్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఏవోవిజిత, డిప్యూటీ ఇంజనీర్స్ ప్రభాకర్, సురేష్, మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్, తిరుపతయ్య, నరసింహారావు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సాయి, సీనియర్ అసిస్టెంట్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో 9 అర్జీలు స్వీకరణ



కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో నెలలో నాలుగు పర్యాయాలు గ్రామసభలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారని, ఈ గ్రామసభలను రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ బషీర్ అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామసభలో రెవెన్యూ సమస్యలపై రైతులు అర్జీలను లిఖిత పూర్వకంగా ఇస్తే వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 9 అర్జీలను స్వీకరించారు. అంతులో 7 అర్జీలు పాసుపుస్తకాల్లో పేర్లు సవరణకు సంబంధించినవి. రెండు అర్జీలు పొలాలకు కొలతలు వేయాలని వచ్చాయన్నారు. వీటిని నిశితంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, గ్రామ రెవెన్యూ అధికారి ఖాదర్‌మస్తాన్, పాటూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు ఆదాల శివారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు విజయసేనారెడ్డి, రైతులు ఉన్నారు.

నియోజకవర్గంలో దెబ్బతిన్న 22 రోడ్ల అభివృద్ధికి రూ. 7 కోట్ల 92 లక్షలు మంజూరు : ఎమ్మెల్యే

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త గూడూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న 22 రోడ్ల అభివృద్ధికి 7 కోట్ల 92 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్ స్టేట్ హైవే రోడ్స్ అభివృద్ధి కింద నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లకు నిధులు మంజూరుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆర్అండ్‌బి మినిస్టర్ బిసి జనార్దన్ రెడ్డికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేసారని తెలిపారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వం నుండి పలు రోడ్లు దెబ్బతిని ప్రజలు రాకపోకలతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా కూటమి ప్రభుత్వం 22 రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందన్నారు. గూడూరు పట్టణం పాత మద్రాస్ – కలకత్తా రోడ్ (పంబలేరు దగ్గర) అభివృద్ధి కొరకు 15 లక్షలు, మద్రాస్ కలకత్తా రోడ్ నుండి ఎన్‌హెచ్ 5 (నారాయణ కాలేజ్ మీదుగా) రోడ్ అభివృద్ధి 15 లక్షలు, మద్రాస్ – కలకత్త రోడ్ బే ఆఫ్ బెంగాల్ రోడ్ 30 లక్షలు, గూడూరు మండలంలోని చెన్నూరు – రామలింగాపురం రోడ్ 20 లక్షలు, చెన్నూరు – పాలిచర్ల రాజు పాలెం రోడ్ 40 లక్షలు, గూడూరు – జయంపు రోడ్ 39 లక్షలు, కాండ్ర ఆర్మేని పాడు రోడ్ 20 లక్షలు, కొండాగుంట నేర్నూరు రోడ్ 25 లక్షలు, చిల్లకూరు మండలం ఉడతావారిపాలెం – పల్లమాల వయా వడ్డీకండ్రిగ రోడ్ 15 లక్షలు, ఉడతావారిపాలెం ఆర్ఎల్ఎస్ రోడ్ 4/2 – 10/3 10 లక్షలు, ఉడతావారిపాలెం ఆర్ఎల్ఎస్ రోడ్ కమ్ 42/0 కమ్ 45/2 25 లక్షలు, లింక్ రోడ్ – అన్నంబాక రోడ్‌కు 16 లక్షలు, తొనుకుమాల రోడ్ – చెడిమాల రోడ్‌కు 30 లక్షలు, కోట మండలం కోట బైపాస్ రోడ్ – తిమ్మానాయుడు పాలెం రోడ్‌కు 9 లక్షలు, నెల్లూరుపల్లి కొత్తపాలెం – పట్టపుపాలెం రోడ్‌కు 20 లక్షలు, జిడి రోడ్ – ఎన్‌డి రోడ్ వయా ఊనుగుంటపాలెంకు 30 లక్షలు, వాకాడు మండలం – తూపిలిపాలెం రోడ్‌కు 3 కోట్ల 50 లక్షలు, లింక్ రోడ్ – గొల్లపాలెం రోడ్‌కు 15 లక్షలు, లింక్ రోడ్ – కొండాపురం రోడ్‌కు 20 లక్షలు, నిడిగిర్తిచిన్నతోట రోడ్ వయా పాములతేరికు 30 లక్షలు, చిట్టమూరు మండలం నాయుడుపేట – దుగరాజపట్నం రోడ్ – అరవపాలెం రోడ్‌కు 10లక్షలు, నియోజకవర్గం అభివృద్ధి కొరకు 7కోట్ల 20లక్షల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రి, జనార్దన్ రెడ్డికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

వాల్మీకి రామాయణం మార్గదర్శిని

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో శ్రీమత్ వాల్మీకి రామాయణ పారాయణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరితీర్థ స్వామీజీ మాట్లాడుతూ ఆది కవి వాల్మీకి రచించిన రామాయణంలో ప్రస్తుం సమాజానికి ఉపయోగపడే అనేక అంశాలను విశదీకరించారన్నారు. ఆదర్శ కుమారుడిగా , భర్తగా, రాజుగా ఎలా ఉండాలో ఇందులో వాల్మీకి మహా ముని కడు కమనీయంగా వివరించారన్నారు. రామాయణం కేవలం ఒక కథ కాదని, మానవుడు ధర్మమార్గంలో ఎలా నడపాలో తెలిపే మార్గదర్శిని అని ఈ సందర్భంగా ఆయన భక్తులకు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శారద చిన్మయం పూజ్యశ్రీ సత్యాత్మనంద సరస్వతి స్వామి, పురుషోత్తమ తీర్థ స్వామి, శ్రీరామతీర్థ స్వామీజీలు పలు విషయాలను ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ఏపీటీఏఎస్ఏ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 4, ప్రభాతవార్త బుధవారం నెల్లూరు జిల్లా ఖజానా కార్యాలయంలో జిల్లా ఖజానా అధికారి బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా ఏపీటీఏఎస్ఏ నూతన సంవత్సర 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఏపీటీఏఎస్ ఏ నెల్లూరు యూనిట్ కార్యదర్శి బూడిద శ్రీనివాసులు, ఏపీటీఏఎస్ఏ అసోసియేషన్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయ వం తంచేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సిబ్బంది అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా మీడియా పని చేయాలి : కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 4, ప్రభాతవార్త ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ సమాజాభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ వారి చాంబర్‌లో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన మీడియా అక్రిడేషన్ కార్డులను కలెక్టర్ అందజేశారు. 2026–2027 సంవత్సరాలకు సంబంధించి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో మొదటి విడతగా ఆమోదించిన కార్డులను సమాచార శాఖ ఆధ్వర్యంలో పంపిణీచేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కా రంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంలో మీడియా మిత్రులు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డులను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, డివిజనల్ పీఆర్వోలు రవికుమార్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

మంత్రి నారాలోకేష్‌తో కుటుంబ సమేతంగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : అమరావతిలోని ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌బాబు ఆహ్వానం మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజాప్రతినిధులతో ఉమ్మడి నెల్లూరుజిల్లా అభివృద్ధి ప్రజాసంక్షేమం తదితర అంశాలపై స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిగాయి. ఈ ఆత్మీయ సమావేశానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కుటుంబసమేతంగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ తమకు ఆత్మీయంగా స్వాగతం పలికి చూపించిన ప్రేమాభిమానాలు తమను ఎంత హత్తుకున్నాయని తెలిపారు. ఆయన బిజీ షెడ్యూల్‌లో కూడా తమకోసం సమ యాన్ని కేటాయించి ఆప్యాయంగా ముచ్చటిం చడం జరిగిందన్నా రు. ఈసందర్భంగా మం త్రికి ఎమ్మెల్యే హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఎమ్మెల్యే మనువడిని ఎత్తుకొని ముచ్చటిం చడం అందరిని ఆశ్చ ర్యానికి గురిచేసింది ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా గరుడవాహనంపై దర్శనమిచ్చిన శ్రీవెంకటేశ్వరుడు

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : కావలి కచేరి మిట్ట, బాలాజీ గుడివీధిలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ప్రత్యేకంగా స్వామిని అలంకరించి గరుడవాహనంపై భక్తులకు దర్శింపచేశారు. ఉభయ కర్తలుగా ఆర్యవైశ్య నేతలు తిరువీది వీరబ్రహ్మం వెంకటేశ్వర్లు సుజాత, తిరువీది ప్రసాద్, సులోచన దంపతులు వ్యవహరించారు. ఈ గరుడవాహనంలో భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి తీర్థప్ర సా దాలు స్వీకరించారు.ఈ ప్రాంతమంతా గో విందనామస్మరణలో మో రుమ్రోగింది. ఆలయ అధ్యక్షులు అన్నవరం వెంకట సత్యనా రాయ ణ ప్రధాన అర్చకులు బుర్రశేషాచార్యులు, పాల కమండలి సభ్యులు పాల్గొని భక్తులు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా చూశారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులు అలరింపచేశాయి.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా రైతులు చేసుకోవాలి



సైదాపురం, మార్చి 4, ప్రభాతవార్త మండలంలో పొలం కలిగి ఉన్న రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్ప నిసరిగా చేసుకోవాలని అగ్రికల్చర్ ఏడీఏ బి.శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని చీకవోలు, మర్లపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఫార్మర్ రిజిస్ట్రే షన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. అనంతరం ఏడీఏ శ్రీదేవి మాట్లాడుతూ పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల వ్యవసాయశాఖకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతులకు అందుతాయని తెలిపారు. వెంటనే రైతులు స్థానిక రైతు సేవ కేంద్రంకు వెళ్లి వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.